క్లుప్తంగా

నిధులు కేటాయించాలని ఎంపీకి వినతి



ఎంపీకి వినతిపత్రం అందజేస్తున్న పద్మశాలి సంఘం ప్రతినిధులు

మోపాల్: నగరశివారులోని 5వ డివిజన్ పద్మశాలి సంఘం 62వ తర్ప కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరుతూ ఆదివారం ఎంపీ ధర్మపురి అర్వింద్‌కు వినతిపత్రం అందజేశారు. అలాగే రజక సంఘం తర్ప–1 మడేల్ మహరాజ్ మందిర ప్రహరీ నిర్మాణానికి నిధులివ్వాలని సభ్యులు ఎంపీని తన క్యాంప్ కార్యాలయంలో కలిసి విన్నవించారు. ఎంపీ సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పద్మశాలీ సంఘం అధ్యక్షుడు జిందం దశరథ్, ప్రధానకార్యదర్శి రచ్చ ఆనంద్, పద్మశాలీ, రజక సంఘం ప్రతినిధులు కల్లెడ భాస్కర్, నవీన్, గంగాధర్, వేముల విశ్వనాథ్, వేముల నర్సింహ స్వామి, శ్రీనివాస్, పోట్టన్న, సతీశ్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

కుమ్మరి శాలివాహన సంఘ భవనం ప్రారంభం



భవనాన్ని ప్రారంభిస్తున్న నాగేంద్ర

నిజామాబాద్‌నాగారం: నగరంలోని 5వ డివిజన్ పరిధిలో కుమ్మరి శాలివాహన సంఘ భవనాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కుమ్మర శాలివాహన కార్పొరేషన్ మాజీ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజకీయాల్లో కుమ్మరి శాలివాహన కులస్తులకు తగిన గుర్తింపు లభించలేదని అన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు ఎన్వీ అంకమ్మ రావు, నార్లపురం రవీందర్, గుమ్మడిల్లి వెంకటేశ్వర్లు, విజ్జగిరి రవికుమార్ శెట్టి, రాజవరపు ఏడుకొండలు, సభ్యులు పాల్గొన్నారు.

రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న రాజేశ్వర్

నిజామాబాద్‌అర్బన్: పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల ఫీజి రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే మంజూరు చేయాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ డిమాండ్ చేశారు. జిల్లా క్రేంద్రంలోని కోటగల్లీలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం వెంటనే మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న రూ.8 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలన్నారు. ప్రభుత్వం నిధులు విడుదల చేయకుంటే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు ద్వారా తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రిన్స్, నిఖిల్, సాయికిరణ్, రాకేశ్, భాను, రూపాంకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

మహాశివరాత్రి ఉత్సవాలకు అంకురార్పణ



పూజల్లో పాల్గొన్న ఆలయ కమిటీ సభ్యులు

సిరికొండ: మండల కేంద్రంలోని లొంక రామలింగేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలకు ఆదివారం అంకురార్పణ చేశారు. గర్భాలయంలో పురోహితులు దండాల నాగరాజు శర్మ, పండిత్ లక్ష్మీకాంత్ శర్మ దీపారాధన చేసి శివ లింగానికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు తాళ్ల శ్రీనివాస్, అవినాశ్, భూమన్న తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపన వార్షికోత్సవాలు



ఉత్సవాల్లో పాల్గొన్న గిరిజనులు

సిరికొండ: ధర్పల్లి మండల కేంద్రంలోని రామారావు మహరాజ్ విగ్రహ ప్రతిష్ఠాపన ఐదో వార్షికోత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. రామారావు మహరాజ్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భోగ్ బండార్ చేపట్టారు. కార్యక్రమంలో నిజామాబాద్ ఏఎంసీ డైరెక్టర్ మంగిత్య, బంజారా సేవా సంఘం మండలాధ్యక్షుడు లాల్‌సింగ్, రమేశ్, దత్తునాయక్, సక్రియానాయక్, శంకర్, రమేశ్, బాలు, గోపి, మోతీరాం, పూజారి దేవి నాయక్, మాలధారులు పాల్గొన్నారు.

అధికారులకు ‘పన్ను’ పాట్లు

- ముగింపు దశలో ఆర్థిక సంవత్సరం
- పన్ను వసూళ్లపై కమిషనర్ ప్రత్యేక శ్రద్ధ
- వసూలు కావాల్సిన పన్నులు రూ.60కోట్లు
- చెల్లింపునకు ముందుకురాని నగరవాసులు
- మొండి బకాయిదారులకు రెడ్ నోటీసులు ఇచ్చే యోచన



రెవెన్యూ సిబ్బందితో రివ్యూ చేస్తున్న కమిషనర్



మున్సిపల్ కార్యాలయం

నిజామాబాద్ సిటీ: నగరంలో పన్ను వసూళ్లకు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు తిప్పలు పడుతున్నారు. ఆర్థిక సంవత్సరం ముగింపు సమయం ఆసన్నమవుతుండడంతో పన్ను వసూళ్లపై కమిషనర్ దిలీప్‌కుమార్ ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. వేగిరంగా వసూలు చేపట్టేందుకు డిప్యూటీ కమిషనర్ రాజేంద్రకుమార్‌కు బాధ్యతలు అప్పగించారు. డీసీ నేతృత్వంలో రెవెన్యూ సిబ్బంది ఆస్తి, నీటిపన్ను, పెండింగ్ బకాయిలు, జరిమానాలు వసూలు చేస్తున్నారు.

సమయం తక్కువ.. టార్గెట్ ఎక్కువ

పన్నుల వసూలుకు మరో నెల మాత్రమే వ్యవధి ఉంది. 2024–25 ఆర్థిక సంవత్సరంలో కార్పొరేషన్ టార్గెట్ దాదాపు రూ. 50 కోట్లు. నీటి, ఆస్తి పన్ను, మున్సిపల్ మడిగెల అద్దెలు, సకాలంలో చెల్లించని పన్నులపై చలానాలు, జరిమానాలు కలిసి మరో రూ. 40 కోట్ల వరకు రావాల్సి ఉంది. మొత్తం రూ.90 కోట్లు వసూలు కావాల్సి ఉండగా ఇప్పటి వరకు కేవలం రూ.27 కోట్ల వరకు మాత్రమే రాబట్టారు. ఇది గతేడాదితో పోలిస్తే కొంతమేరకు మెరుగు. కాగా, దాదాపు మరో రూ.60 కోట్ల వరకు పన్నులు రాబట్టాల్సి ఉంది. మొండి బకాయిదారులు పెరిగిపోతుండడం, కొంతమంది కోర్టులో దావా వేసి పన్నుల చెల్లింపునకు ముందుకు రావడంలేదు.

ప్రభుత్వ కార్యాలయాలు సైతం..

బల్దియాకు ప్రభుత్వ కార్యాలయాలు సైతం పన్నులు చెల్లించడం లేదు. కొన్నేళ్లుగా బకాయిలు పేరుకుపోయాయి. బల్దియా అధికారులు దృష్టి సారించకపోవడంతోనే బిల్లులు వసూలు కావడం లేదనే విమర్శలు వస్తున్నాయి. కాగా, ఇకపై ప్రభుత్వ కార్యాలయాలు కూడా బకాయిలతోపాటు పన్నులు చెల్లించాల్సిందేనని కమిషనర్ స్పష్టం చేస్తున్నారు. వారికి సైతం నోటీసులు ఇస్తామని తేల్చిచెబుతున్నారు.

సర్కిళ్ల వారీగా సమీక్ష

పన్నుల వసూలులో భాగంగా కార్పొరేషన్ పరిధిలోని 5 సర్కిళ్లలో ఐదుగురు నోడల్ ఆఫీసర్లను నియమించారు. రోజూ ఉదయం 7 గంటల నుంచే పన్నుల వసూళ్లు చేపడుతున్నారు. రోజువారీ పన్నుల వసూళ్లను కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేస్తున్నారు. ఏరోజుకారోజు పన్నుల వసూళ్లపై అధికారులకు నివేదికలు పంపుతున్నారు.

పన్నులు చెల్లించి సహకరించాలి

బల్దియాకు చెల్లించాల్సిన పన్నులు ఎప్పటికప్పుడు సకాలంలో చెల్లించాలి. నల్లా, ఇతర బిల్లులు వెంటనే చెల్లించి జరిమానా కట్టే పరిస్థితి తెచ్చుకోవద్దు. మార్చిలోపు చెల్లిస్తామన్న ఆలోచనను విరమించుకొని, వెంటనే పన్నులు చెల్లించాలి.

– రాజేంద్రకుమార్, డిప్యూటీ కమిషనర్

పదవిని కాపాడుకునేందుకు సీఎం కుట్ర

- కాంగ్రెస్ అభ్యర్థిని ముఖ్యమంత్రే ఓడిస్తున్నాడు
- పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం స్వతంత్ర అభ్యర్థి జడ్సన్



సమావేశంలో మాట్లాడుతున్న జడ్సన్

నిజామాబాద్‌నాగారం: తన పదవిని కాపాడుకునేందుకు కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిని ఓడించడానికి సీఎం రేవంత్‌రెడ్డి కుట్రలు చేస్తున్నారని పట్టభద్రుల నియోజకవర్గ స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి బక్క జడ్సన్ తెలిపారు. ఆదివారం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడు, టీడీపీ పూర్వ కార్యకర్త అయిన మేడిపల్లి సత్యం అని తెలిపారు. అతనికి అత్యంత సన్నిహితుడైన ప్రసన్న హరికృష్ణకు ఎమ్మెల్సీ బీఫామ్ కోసం సీఎం ప్రయత్నించారని అన్నారు. ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు తన పంతం నెగ్గించుకొని నరేందర్‌రెడ్డికి ఇప్పించారని అన్నారు. 42 అసెంబ్లీలు ఉన్న ఈ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గంలో రామచంద్రపురం నుంచి ఆదిలాబాద్ వరకు శ్రీధర్‌బాబు పేరు మారుమోగుతుందని తలచిన రేవంత్‌రెడ్డి తనకు అనుకూలంగా ఇదివరకే ఉపముఖ్యమంత్రి రేసులో ఉన్న టువంటి పొన్నం ప్రభాకర్‌ను రంగంలోకి దించి ప్రసన్న హరికృష్ణను ఇండిపెండెంట్‌గా నామినేషన్ వేయించారని ఆరోపించారు. ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్‌రెడ్డి తనకు పదవి గండం ఉందని గ్రహించి శ్రీధర్‌బాబు ప్రాబల్యాన్ని నియంత్రించాలని ఏ విధంగానైనా కాంగ్రెస్ అభ్యర్థిని ఓడించాలన్న వ్యూహంలో భాగంగా రేవంత్‌రెడ్డి ఈ పన్నాగం పనుతున్నారని పేర్కొన్నారు. జరుగుతున్న పరిణామలను పట్టభద్రులు పరిశీలించాలన్నారు. ఈ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నన తనను గెలిపించాలని కోరారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం



డిచ్‌పల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న తారాచంద్ నాయక్



తాళ్లరామడుగులో ప్రచారం చేస్తున్న నాయకులు

- ఐడీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్ నాయక్

డిచ్‌పల్లి: కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని ఐడీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్ నాయక్ అన్నారు. ఆదివారం డిచ్‌పల్లి మండల కేంద్రంలో తెయూ విద్యార్థులు, ఔట్ సోర్సింగ్ సిబ్బంది, కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా యువతకు ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తూ, అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు. పేర్కొన్నారు. పలు చోట్ల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో యాదగిరి, బలరాం, విఠల్ రాథోడ్, సుధాకర్, పాండు, మారుతి, సురేశ్, చౌహాన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ అధిష్టానం ప్రణాళికతో ముందుకు వెళ్తోందని త్వరలో జరుగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డిని గెలిపించాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కాటిపల్లి నగేశ్ రెడ్డి కోరారు. ముల్లంగి గ్రామంతోపాటు పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిన్నోళ్ల నర్సయ్య, నాయకులు గంగారెడ్డి, మధుసూదన్, శ్రీను, సాయిలు, పట్టభద్రులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ప్రచారం

సిరికొండ: మండలంలోని తాళ్లరామడుగులో కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మద్దతుగా ఆ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు బాకారం రవి, నాయకులు బాకారం సంతోష్, కుందేళ్ల శ్రీనివాస్, ప్రవీణ్ పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్‌రెడ్డిని గెలిపించాలని డీసీసీ కార్యదర్శి చందర్‌నాయక్ కోరారు. మండలంలోని తాటిపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నాయకులు బన్నాజీ, శ్రీనివాస్, నందిలాల్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

ఇంధన పొదుపుతో కాలుష్య రహిత సమాజం




సైకిల్ ర్యాలీలో పాల్గొన్న డీలర్లు, అధికారులు

సుభాష్‌నగర్: ఇంధన పొదుపుతో కాలుష్య రహిత సమాజాన్ని నిర్మించవచ్చని హెచ్‌పీసీఎల్ ఆర్‌ఎం శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని పాత కలెక్టరేట్ వద్ద మినిస్ట్రీ ఆఫ్ పెట్రోలియం అండ్ న్యాచురల్ గ్యాస్ సూచనల మేరకు హెచ్‌పీసీఎల్ ఆధ్వర్యంలో ఇంధన పొదుపుపై సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఇంధనాన్ని పొదుపుగా వాడుకుని భవిష్యత్ తరాలకు అందించాలని సూచించారు. ప్రత్యామ్నాయ వనరులైన సీఎన్‌జీ, ఎలక్ట్రికల్ వాహనాల వైపు వినియోగదారులు మొగ్గు చూపాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో హెచ్‌పీసీఎల్ ఆఫీసర్ యతేంద్ర కోమా, పిల్లల వైద్యనిపుణులు శ్రీశైలం, డీలర్లు కర్క శ్రీకాంత్‌రెడ్డి, విజయ్ కుమార్ స్వామి, వినోద్‌రెడ్డి, డీలర్లు పాల్గొన్నారు.

ఇసుకపై చర్చలకు సిద్ధమా..

మోర్తాడ్: బాల్కొండ నియోజకవర్గంలో ఇసుక ధరల విషయంలో తమ పార్టీ నాయకులపై కాంగ్రెస్ పార్టీ నేత ముత్యాల సునీల్‌రెడ్డి చేసిన ఆరోపణలపై చర్చలకు సిద్ధమా అని ఏర్గట్ల మాజీ ఎంపీపీ కొలిప్యాక ఉపేంద్ర, పార్టీ మండల అధ్యక్షుడు రాజాపూర్ణనందం సవాల్ విసిరారు. ఏర్గట్ల మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట ఆదివారం విలేకరులతో మాట్లాడారు. తమ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఒక్కో ట్రాక్టర్ లోడ్‌ను రూ.6వేలకు విక్రయించారని ఆరోపించారని వెల్లడించారు. ఇప్పుడు తప్పుడు వే బిల్లులతో అధిక ట్రిప్పులు తరలిస్తున్నారని ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా జేసీబీ ఏర్పాటు చేసి అధిక ట్రిప్పులు తరలించారని అన్నారు. ఇసుక ధర, రవాణా విషయంలో చర్చలకు సిద్ధమైతే తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట చర్చలకు రావాలని సూచించారు.



ఏర్గట్లలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

ఉత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం



ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

సిరికొండ: ఉమ్మడి జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ శైవ క్షేత్రం లొంక రామలింగేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించే మహా శివరాత్రి ఉత్సవాలకు రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. ఈ నెల 26 నుంచి మూడు రోజుల పాటు నిర్వహించే ఉత్సవాల్లో, స్వామి వారి కల్యాణంలో పాల్గొనాలని ఎమ్మెల్యేను కోరారు. ఆలయం వద్ద నిర్మించ తలపెట్టిన త్రితల రాజగోపురం ఫ్లెక్సీని, పోస్టర్లను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఆలయ అభివృద్ధికి సహకారం అందిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేను ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. కాంగ్రెస్ నాయకులు దేగాం సాయన్న, దుప్పారి భాస్కర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు బడాల సంతోష్, బోయిడి ప్రకాశ్, దాసరి మారుతి, లక్ష్మీనారాయణ, పారిపల్లి బినీల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం సమావేశానికి తరలిరావాలి



మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ కంచెట్టి గంగాధర్

డిచ్‌పల్లి: జిల్లా కేంద్రంలోని భూంరెడ్డి కన్వెన్షన్‌లో సోమవారం నిర్వహించే పట్టభద్రుల సమావేశానికి సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని, మండలంలోని పట్టభద్రులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎంపీపీ కంచెట్టి గంగాధర్ కోరారు. ఆదివారం డిచ్‌పల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో పాలసాని శ్రీనివాస్, చిన్నోల్ల నర్సయ్య, న్యాస రాజేశ్వర్, పెద్దోళ్ల శ్రీనివాస్, ఇబ్రహీం, శ్రీనివాస్‌గౌడ్, వేణు, ఆశారెడ్డి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.


పురోహితులకు ఆస్ట్రో గ్లోరీ అవార్డులు



అవార్డు అందుకుంటున్న నటకృష్ణ

ఇందల్వాయి: మండలంలోని నల్లవెల్లి వేంకటేశ్వర స్వామి ఆలయ అర్చకుడు బోనాల నటకృష్ణ, ఇందల్వాయి రామాలయ అర్చకుడు కాందళై రాజగోపాలచారిలకు ఆస్ట్రో గ్లోరీ అవార్డు లు దక్కాయి. ఇంటర్‌నేషనల్ ఆస్ట్రో వైదిక ఫెడ రేషన్ ఆధ్వర్యంలో ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో ఆదివారం నిర్వహించిన ఓ కార్యక్రమంలో వారు ఈ అవార్డులను అందుకున్నారు. జ్యోతిష్య శాస్త్రానికి వారు చేస్తున్న సేవలకు గుర్తింపుగా వారికి ఈ గౌరవం దక్కింది.

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి



మాట్లాడుతున్న షఫీవుల్లా

నిజామాబాద్‌నాగారం: విద్యారంగ సమస్యలను పరిష్కరించకపోతే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని ఏఐపీఎస్‌యూ జాతీయ కార్యదర్శి షఫీవుల్లా అన్నారు. ఆదివారం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. జిల్లా కేంద్రంలోని న్యూఅంబేడ్కర్ భవన్‌లో 22, 23వ తేదీల్లో రెండు రోజులపాటు రాష్ట్ర మహాసభలు నిర్వహించినట్లు తెలిపారు. గత ఏడు దశాబ్దాల నుంచి నిరంతరం విద్యారంగ సమస్యల పరిష్కారానికి అలుపెరుగని పోరాటాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మహాసభల్లో గత కార్యక్రమాలను సమీక్షించుకొని, భవిష్యత్తు కార్యక్రమాలను రూపొందించుకోవడం జరుగుతుందని అన్నారు. అందుకోసం ఒక నూతన కమిటీని 13 మంది సభ్యులతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులుగా బోడ అనిల్, మన్నెకుమార్ ఎన్నికయ్యారని, రాష్ట్ర సహాయ కార్యదర్శిగా బేగరి సాయికుమార్, ఉపాధ్యక్షులుగా రాజు, కోశాధికారిగా ఆనంద్ అదేవిధంగా ఎనిమిది మంది కమిటీ సభ్యులతో కమిటీ ఎన్నుకున్నారు. నాయకులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ తల్లీ.. కరుణించమ్మా



ఎల్లమ్మగుట్టలో బోనాలను ఊరేగిస్తున్న భక్తులు

- ఘనంగా ఎల్లమ్మ ఆలయ దశమ వార్షికోత్సవం
- బోనమెత్తిన అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్



బోనం ఎత్తుకున్న ఎమ్మెల్యే ధన్‌పాల్

నిజామాబాద్ రూరల్: నగరంలోని ఎల్లమ్మ గుట్ట ఆలయ దశమ వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో భక్తులు ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవాలకు అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా హాజరై పూజలు చేసి బోనం ఎత్తుకున్నారు. నగరంలోని అతిపురాతనమైన ఎల్లమ్మ ఆలయానికి ప్రత్యేక విశిష్టత ఉందన్నారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలు ఎప్పుడూ ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. గత మూడు రోజులుగా ఆలయంలో భక్తులు పూజలు, హోమం, నైవేద్యం కార్యక్రమాలు చేపడుతున్నారు. కార్యక్రమంలో పసుపుబోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేశ్ కులాచారి, ఉపాధ్యక్షుడు నాగోళ్ల లక్ష్మీనారాయణ, కార్పొరేటర్ న్యాలం రాజు, బొబ్బిలి వేణుగోపాల్, రెంజర్ల నరేశ్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటుతో బుద్ధి చెప్పాలి



ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా

సుభాష్‌నగర్: గత ప్రభుత్వం మాదిరిగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మేధావులు, విద్యావంతులు ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా పిలుపునిచ్చారు. ఆదివారం ఉమ్మడి నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రులు, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా నగరంలోని పాత కలెక్టరేట్ మైదానం, అమరవీరుల పార్క్‌లో బీజేపీ బలపర్చిన అభ్యర్థుల తరపున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర సాధనకు ఎందరో వీరులు ఆత్మబలిదానం చేస్తే వారి త్యాగాలు, ఆశయాలు తుంగలో తొక్కుతున్నారన్నారు. హైదరాబాద్ భాగ్యలక్ష్మి అమ్మవారి సాక్షిగా కాంగ్రెస్ ప్రకటించిన యూత్ డిక్లరేషన్ హామీలు ఎన్ని అమలు చేశారో సీఎం రేవంత్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వలేక.. ఉద్యోగ విరమణ వయస్సు పెంచి వారిపై పని భారం మోపుతున్నారని ఆరోపించారు. నిరుద్యోగులు, యువత, టీచర్ల పక్షాన పోరాడే బీజేపీ బలపర్చిన అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొమరయ్యకు ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

బీసీ అభ్యర్థిని గెలిపించాలి



మాట్లాడుతున్న రాము

నిజామాబాద్‌నాగారం: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థి కొమరయ్యను ఎస్సీ, ఎస్టీ, బీసీలు గెలిపించాలని ఉస్మానియా జేఏసీ ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు రాము కోరారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. పార్టీలకు అతీతంగా అందరు ఏకమై గెలిపించడానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	89,300	వెండి(కిలో)	1,02,000
22 క్యారెట్స్	82,415	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సిడ్	160
		లైవ్	100
స్కిన్‌లెస్	180	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	8	15	గాజరుగడ్డ	30	50
బెండకాయ	40	80	పచ్చిమిర్చి	25	50
బీరకాయ	50	80	దోసకాయ	30	50
దొండకాయ	30	50	ఆలుగడ్డ	20	40
బీర్నీసుకాయ	30	50	గోబిగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిపువ్వు	20	40
వంకాయ	10	20	బీట్‌రూట్	25	50
పాలకూర	20	40	కరివేపాకు	60	110
మెంతికూర	30	50	చామగడ్డ	40	60
కొత్తిమీర	20	40	గోరుచిక్కుడు	40	60
పుదీనా	40	80	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	40	60			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

- స్క్రీన్-1: జాబిలమ్మ నీకు అంత కోపమా -11.00, 1.40, 7.30; రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్-4.30, 10.20
- స్క్రీన్-2: ఛావా(హిందీ)-11.00,1.40,4.40, 7.30, 10.20
- స్క్రీన్-3: తండేల్(తెలుగు)-1.45, 4.40, 7.30; బాపు(తెలుగు)-10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

- స్క్రీన్-1: రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్(తెలుగు)-10.15, 4.00, 7.10, 10.20; బాపు(తెలుగు)-1.25
- స్క్రీన్-2: ఛావా(హిందీ)-10.00, 7.20, 10.40; రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్(తెలుగు)-1.20; జాబిలమ్మ నీకు అంత కోపమా -4.30
- స్క్రీన్-3: జాబిలమ్మ నీకు అంత కోపమా-10.30; ఛావా(హిందీ)-1.20; తండేల్(తెలుగు)-4.40, 10.20; బాపు(తెలుగు)-7.45
- స్క్రీన్ -4: ది డెవిల్స్ చైర్(తెలుగు)-11.30; రామం రాఘవం(తెలుగు)-1.45; ఛావా(హిందీ)-4.20; సంక్రాంతికి వస్తున్నాం(తెలుగు)- 7.40; జాబిలమ్మ నీకు అంత కోపమా-10.40

- లలితామహల్: తండేల్(తెలుగు)
- దేవి: జాబిలమ్మ నీకు అంత కోపమా(తెలుగు)-11.15, 6.15; రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్(తెలుగు)-2.15, 9.15
- నటరాజ్: ఛావా(హిందీ)
- విజయ్: సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)